# జేఎన్‌టీయూలో జోనల్ స్థాయి సాంకేతికోత్సవం



రోబోల ప్రదర్శనలో విద్యార్థులు

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: ఐఐటీ బొంబాయి ఆధ్వర్యంలో ఆదివారం జేఎన్‌టీయూలో జోనల్ స్థాయి సాంకేతికోత్సవం నిర్వహించారు. ఇందులో ఇంజినీరింగ్ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పలు విభాగాల్లో పోటీలు నిర్వహించారు. రోబోలతో విద్యార్థులు సందడి చేశారు. ధీటాషిఫ్ట్, రోబోరీచ్, మెస్మరైజ్, జీరోకోడ్, ఇన్నోవేట్‌ఎక్స్ తదితర అంశాల్లో నిర్వహించిన పోటీల్లో విద్యార్థులు పాల్గొని ప్రతిభాపాటవాలు ప్రదర్శించారు. రోబోరీచ్, ధీటాషిఫ్ట్, మెస్మరైజ్ నుంచి 16జట్లు, జీరోకోడ్, ఇన్నోవేట్‌ఎక్స్ విభాగాల్లో ఒక్కోదాని నుంచి 15 చొప్పున మొత్తం 30 జట్లు ఎంపికయ్యాయి. జోనల్ స్థాయిలో ఎంపికైన ఈ జట్ల సభ్యులు డిసెంబరు 16 నుంచి 18 వరకు ఐఐటీ బొంబాయిలో జరిగే ఫైనల్ పోటీల్లో తలపడతారు.